విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189




TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల సోమవారం 27 మే 2024 పేజీలు : 4 వెల : రూ.2


### బంగాళాఖాతంలో తీవ్రతుఫానుగా మారిన రెమాల్...

## మోదీ హై లెవెల్ మీటింగ్



**మన వార్త** ఉత్తర బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'రెమాల్' తుపాను నేడు తీవ్ర తుపానుగా రూపాంతరం చెంది. రెమాల్ తుపానుపై ప్రధాని మోదీ హై లెవెల్ మీటింగ్ నిర్వహించారు. వెస్ట్ బెంగాల్‌లో తీరం దాటనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.వెస్ట్ బెంగాల్‌కు జాతీయ విపత్తు దళం ద్వారా అన్ని రకాల సహాయం అందించాలని ప్రధాని మోదీ ఆదేశించారు.తీవ్ర తుపానుగా బలపడిన 'రెమాల్' ఈరోజు అర్ధరాత్రి బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ మధ్య తీరాన్ని దాటుతుందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. తుపాను ప్రభావంతో గంటకు 110 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. గంటకు 135 కిలోమీటర్ల వేగంతోనూ గాలులు వీచే అవకాశముందని తెలిపింది. ముందస్తు చర్యల్లో భాగంగా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దించారు.

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన నందమూరి బాలకృష్ణ...



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కలిశారు. మర్యాదపూర్వకంగానే బాలకృష్ణ రేవంత్ రెడ్డిని కలిశారని ముఖ్యమంత్రి కార్యాలయవర్గాలు వెల్లడించాయి.తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలను చేపట్టిన తర్వాత బాలకృష్ణ ఆయనను కలవలేదు. సినిమా షూటింగ్ లు తర్వాత ఏపీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న బాలకృష్ణ ఆయనను కలవలేకపోయారు.మర్యాదపూర్వకంగానే అయితే ఇప్పుడు ఏపీలో ఎన్నికలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బాలకృష్ణ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిద్దరూ కాసేపు ముచ్చటించుకున్నారు. ఏపీ రాజకీయాలపైన వారిద్దరూ కొద్దిసేపు చర్చించుకున్నారని తెలిసింది. దీంతో పాటు సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలు కూడా వీరి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది.


## నిమ్స్ పేదల ఆలయం..

# సీఎం రేవంత్ ఆసక్తికర ట్వీట్..



**మన వార్త** ప్రమాదవశాత్తు ఛాతిలో బాణం దిగి దాదాపు గుండెకు దగ్గరగా చేరిన ఆ బాణంను తొలగించి ఒక ఆదివాసీ యువకుడిని ప్రాణాపాయ స్థితి నుంచి నిమ్స్ వైద్యులు కాపాడారు. ఛత్తీస్గఢ్ లోని బీజాపూర్కు చెందిన గుత్తికోయ గిరిజన తెగకు చెందిన సోది నందాకు ప్రమాదవశాత్తు ఛాతిలో బాణం గుచ్చుకోగా మొదట భద్రాచలం ఏరియా ఆసుపత్రి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు, గాంధీకి రాగా చివరికి నిమ్స్ డాక్టర్లు ఆపరేషన్ చేసి బాణాన్ని తొలగించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం కుదుటపడుతున్నట్లు సమాచారం. అయితే నిమ్స్ వైద్యులు అతినిని ప్రత్యేక కేసుగా పరిగణించి ఫ్రీగా ట్రీట్మెట్ చేశారు. దీంతో వైద్యులపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం నిమ్స్ వైద్యులపై ప్రసంశలు కురిపించారు. ఈ నేపథ్యంలోనే ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. గిరిజన యువకుడు సోది నంద ఛాతి భాగంలో దిగిన బాణాన్ని చాకచక్యంగా, అత్యంత నిపుణతతో తొలగించి నిండు ప్రాణం కాపాడిన నిమ్స్ వైద్య బృందానికి నా అభినందనలు. సామాన్య ప్రజల్లో నిమ్స్ దావాఖాన పట్ల ఉన్న నమ్మకాన్ని మరోసారి రుజువు చేశారన్నారు. భవిష్యత్లో నిమ్స్ మరింత విస్తృతంగా వైద్య సేవలు అందించి, పేదల దేవాలయంగా పేరు తెచ్చుకోవాలని కోరుకున్నారు.

### రాజస్తాన్‌లోని ఫలోదీలో తాజాగా 50 డిగ్రీల ఉష్ణోగ్రత...




**మన వార్త** ఉత్తర భారతదేశంలో ఎండలు మండిపోతున్నాయి. ప్రధానంగా రాజస్తాన్‌లో ఉ ష్ణోగ్రతలు నానాటికీ పెరుగుతున్నా యి. రాజస్తాన్‌లోని ఫలోదీలో తాజాగా 50 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది.దేశంలో ఈ స్థాయిలో ఉష్ణోగ్రత రికా ర్డు కావడం ఐదేళ్ల తర్వాత ఇదే మొదటిసారి. 2019 జూన్ 1న రాజస్తాన్‌లోని చురూలో 50.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. హిమాలయ రాష్ట్రమైన హిమాచల్‌ప్రదేశ్‌తోపాటు ఈశాన్యంలోని అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్‌లోనూ ఎండల ధాటికి జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం రాజస్తాన్‌లోని బార్మర్‌లో 48.8, జైసల్మేర్‌లో 48, బికనెర్‌లో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యా యి. పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహార్‌లో 40.5 డిగ్రీలు, అస్సాంలోని సిల్చార్‌లో 40, లుమిడింగ్‌లో 43, అరుణాచల్‌లోని ఈటానగర్‌లో 40.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# రఫాపై దాడులు ఆపండి



హేగ్ **మన వార్త** : రఫాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న నరహంతక దాడులకు తక్షణమే నిలిపివేయాలని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె) ఆదేశించింది. నగరంలో మానవతా పరిస్థితి మరింత దిగజారక ముందే దాడులను అరికట్టాలని కోర్టు రూలింగ్ ఇచ్చింది. గాజాలో కాల్పుల విరమణ జరిగేలా చూడాలని కోరుతూ దక్షిణాఫ్రికా దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. పౌర మరణాలను నివారించేందుకే ముందుగా ఖాళీచేయాలని ఆదేశించామని ఇజ్రాయిల్ మిలిటరీ చేసిన వాదన నమ్మశక్యంగా లేదని కోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాన్ని ఐసిజె చీఫ్ నవాఫ్ సలామ్ చదివి వినిపించారు. ఇజ్రాయిల్ తక్షణమే రఫాలో తన మిలిటరీ ఆపరేషన్‌ను నిలిపివేయాలని, ఇతరత్రా మార్గాల్లో దాడులు చేయరాదని కోర్టు ఆదేశించింది. ఇజ్రాయిల్ ఈ పని చేయకపోతే రఫాలో పౌర జీవనం మొత్తం నాశనమైపోతుందని హెచ్చరించింది. కోర్టు గత మార్చిలో జారీ చేసిన ఆదేశాన్ని ఇజ్రాయిల్ బేఖాతరు చేసింది. ఐసిజె రూలింగ్‌కు ఏ దేశమైనా చట్టపరంగా బద్ధురాలై ఉండాలి. అయితే, దీనిని అమలు చేసి తీరాల్సిందేనని కోర్టు బలవంతపెట్టలేదని ఇజ్రాయిల్ ప్రతినిధి అన్నారు. ఇజ్రాయిల్ తన పౌరులను కాపాడుకోకుం డా ఈ భూమండలం మీద ఏ శక్తి అడ్డుకోజాలదని హూంకరించారు.

### బ్రిటన్ ముందస్తు సాధారణ ఎన్నికలు



**మన వార్త** జులై 4న సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ బుధవారం చేసిన ప్రకటన తన సొంత కన్జర్వేటివ్ ఎంపీలకు కూడా షాక్ ఇచ్చింది. పోల్స్‌లో ప్రతిపక్ష లేబర్ పార్టీ కంటే టోరీలు 20 పాయింట్లు వెనుకబడి ఉండటంతో మంత్రులు, వెనుక బెంచ్‌లు ఈ నిర్ణయాన్ని "పిచ్చి"గా పేర్కొన్నారు. ప్రధాన మంత్రి తన ప్రకటన చేయడానికి కుండపోత వర్షంలో డౌనింగ్ స్ట్రీట్ వెలుపల నిలబడటానికి ఒక గంట కంటే తక్కువ సమయంలో పిలిచే క్యాబినెట్ సమావేశం వరకు సునాక్ సన్నిహిత మంత్రివర్గ మిత్రులు చీకటిలో ఉంచబడ్డారు.ఏది ఏమైనప్పటికీ, సునాక్ నిర్ణయం, దాని అమలు వేగం, గోప్యత బ్రిటీష్ పాలక వర్గం, యుఎస్‌లోని దాని సామ్రాజ్యవాద మిత్రపక్షాల లెక్కలతో ముడిపడి ఉన్నాయి. యుద్ధంపై పెరుగుతున్న వ్యతిరేకతను నివారించడానికి, భారీ తీవ్రతరం కోసం రాజకీయ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి ముందస్తు ఎన్నికలు అవసరం.వలసలు సమగ్రతను బెదిరించేందుకు శత్రు రాజ్యాలు ఆయుధాలు చేస్తున్నాయి. మన సరిహద్దుల గురించి." సార్వత్రిక ఎన్నికలపై యుద్ధం జాతీయ భద్రతపై దృష్టి కేంద్రీకరించడం అనేది ఉక్రెయిన్ సంఘర్షణలో కొత్త దశ కోసం అధునాతన సన్నాహాల ద్వారా నిర్దేశించబడుతుంది, ఇందులో రష్యాను నేరుగా లక్ష్యంగా చేసుకోవడానికి నాటో ఆయుధాలను ఉపయోగించడం, యుద్ధ ప్రాంతానికి నాటో దళాలను పంపడం కూడా ఉంటుంది.


మన వార్త ప్రజాగళానికి అక్షర రూపం MANA VAARTHA


epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


### యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు...



మన వార్త యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు.వేసవి సెలవులు, వారాంతం కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.మెట్ల దారిలో రద్దీ నెలకొంది. స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులుదీరారు. తమ కోర్కెలు తీరాలని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి ఉచిత ప్రవేశ దర్శనానికి సుమారు 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి గంటన్నర సమయం పడుతోంది. ప్రసాద విక్రయ శాల, శ్రీసత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండ కింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల రద్దీ నెలకొంది.



# జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల పై పోలీసులు కొరడా..

**-జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు**
**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



**వేములవాడ, మే 26 (మన వార్త ప్రతినిధి నందు):** జిల్లాలో నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం,ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే %ూణ% యాక్ట్ నమోదు చేస్తాం.జిల్లాలో ఈ సంవత్సరం 19 కేసులలో నకిలీ ఏజెంట్లను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.విదేశాల్లో ఉద్యోగాల కోసం , ఉపాధి కోసం వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దు.జిల్లాలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా టీమ్ లగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 03 కేసులు నమోదు చేయడం జరిగిందని,నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే %ూణ% యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ గల్ఫ్ ఎజెంట్స్ విజిట్ వీసాల పై జిల్లాలో ఉన్న నిరుద్యోగులని టార్గెట్ చేసి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని మాయ మాటలు చెప్పి ఇక్కడి నుండి గల్ఫ్ దేశాలకి పంపిస్తారు. అక్కడికి అప్పులు చేసి వెళ్లిన తరువాత కంపనీ వీసా కాదని తెలిసి దేశం కానీ దేశంలో ఎం చేయాలో తెలియక అష్ట కష్టాలు పడి స్వదేశానికి తిరుగు ప్రయాణం అవడం లేదా అక్కడే ఏదో చిన్న చితక కూలి పని చేసుకోవడం వంటివి జరుగుతునాయని,అయితే ఎవరైతే ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారు నేరుగా పోలిసులకు పిర్యాదు చేస్తే ఆ పిర్యాదు పై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు ఏజెంట్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో గత సంవత్సరం 43 కేసులు ,ఈ సంవత్సరం 19 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం,ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే సదరు ఏజెన్సీల రద్దు కు సిఫారసు చేయడం తో పాటు వారి పై %ూణ% యాక్ట్ పెట్టడం జరుగుతుందన్నారు.విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని,జిల్లాలో ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందవలసిందిగా సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు గాను పోలీస్ శాఖ వారిని సంప్రదించవచ్చని సూచించారు.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన, విదేశాలకు పంపిస్తా అని డబ్బులు తీసుకొని , పాస్పోర్ట్ తూసుకోని పంపకుండా మోసం చేసిన , నకిలీ గల్ఫ్ ఏజెంట్ల కి సంబంధించిన సమాచారం ఉంటే సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

# ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా, రాజలింగు మోతె అడ్వకేట్**




**మంచిర్యాల జిల్లా మే 26 (మన వార్త ప్రతినిధి):-** నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానందుతున్నాయని, పెరుగుతున్న ధరలు సామాన్యులకు గుది బండగా మారాయని, ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా, రాజలింగు మోతె అడ్వకేట్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి హరి చరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే పెరుగుతున్న ఎండలకు తోడు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు రోజు రోజుకు పెరగటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ధరలను నియంత్రించడం కోసం జిల్లాల వారీగా ధరల పర్యవేక్షణ కమిటీలు ఉన్నా, అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. పన్నుల పేరుతో ప్రజలపై భారం వేస్తున్న ప్రభుత్వాలు నిత్యావసర ధరల నియంత్రణకు ప్రయత్నించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా పెరుగుతున్న ధరలను అరికట్టడానికి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసాల శంకర్, నల్లమలపు రాము, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, మే 26 (మన వార్త ప్రతినిధి నందు):** రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం వెంకట్రావ్ పేట గ్రామానికి చెందిన మరుపాక రాజవ్వ ఇటీవల ఉపాధి హామీ పనికి వెళ్లి మట్టి పెల్లలు విరిగి పడి మృతి చెందగా ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు అలాగె గాయపడిన వారికీ మెరుగైన వైద్యం అందిస్తున్నాం అన్నారు వారికి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వేములవాడ మే 26 ( మన వార్తా ప్రతినిధి)**




రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు 2002. 2003 సంవత్సరానికి చెందిన టెన్త్ బ్యాచ్ ఈరోజు స్కూల్లో గెట్ టుగెదర్ పార్టీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా అప్పుడు చదివిన విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అప్పుడు విద్య బోధన చేసిన గురువులకు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్య బోధన చెప్పిన గురువులు విట్టల్, మోహన్ రంగ, నరసయ్య, అంజయ్య, నరేష్, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి అందరూ చాలా రోజుల తర్వాత కలిసినందుకు చాలా సంతోషంగా ఆనందంగా తన వ్యక్తిగత అనుభవాలు వ్యక్తం చేశారు.

# ఎన్గల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం..



**వేములవాడ, మే 26 (మన వార్త ప్రతినిధి నందు):** చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఆదివారం వన్ హాస్పిటల్స్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు కీర్తిశేషులు చీటి విజయ కుమార రావు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె చీటి లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో భాగంగా గ్రామస్తులకు ఉచితంగా బి.పి, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వాహకురాలు డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఎన్గల్ గ్రామస్తులు వైద్యం చేయించుకోవడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీర్చడంతో పాటు వారికి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు ఎవరైనా, ఎప్పుడైనా, వారికి ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న కరీంనగర్ లోని తమ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవచ్చని, అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు తమ వైద్యులు సిద్ధంగా ఉన్నారని, తమ ఆసుపత్రిలో ఆయా కంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్ లు పని చేస్తాయని, క్యాష్ లెస్ ట్రీట్మెంట్ కూడా అందుబాటులో ఉందని అన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

# దళిత రత్న శ్రీ గంపల రాజయ్య 50 వారాలు జ్ఞానమాల...

**-ముఖ్య అతిథిగా రచయిత వడ్డేపల్లి మల్లేష్..**




**అల్వాల్ మే 27 (మన వార్త ప్రతినిధి: అంతోని)** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్లోని ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మరియు అణగారిన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత రత్న శ్రీ గంపల రాజయ్య 50 వారాలు జ్ఞానమాల నిర్వహిస్తున్న సందర్భంగా వారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తరపున జై భీమ్ లు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము 50వ జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రచయిత వడ్డేపల్లి మల్లేష్ మా అభినందన అభినందనలు అలాగే కాలనీ అధ్యక్షులు దళిత రత్న సీఎం యాదగిరి టి యాదులయ్య ఆర్ బాలరాజ్ రమేష్ దాసు డప్పు ఆనంద్ మరియు మూర్తి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి తమ అమూల్యమైన సమయాన్ని కేటాయిస్తున్నటువంటి పెద్దలకు అందరికీ అంబేద్కర్ యువజన సంఘం తరపున మా ప్రత్యేక ధన్యవాదాలు జై భీమ్ లు తెలుపుతున్నాము.

# గాలి దుమారానికి చెట్టు కూలి అక్కడికక్కడే మృతి చెందాడు..



**మేడ్చల్ జిల్లా బొమ్మలరామారం మే 27 (మన వార్త ప్రతినిధి: అంతోని)** మేడ్చల్ జిల్లా బొమ్మలరామారం గ్రామానికి చెందిన నాగిరెడ్డి రాంరెడ్డి తిమ్మాయిపల్లి నుండి శామీర్పేట్ వెళ్లే దారిలో గాలి దుమారానికి చెట్టు కింద నిలుచొని ఉన్నాడు. చెట్టు కూలి తలపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దయచేసి గాలి దుమారం వస్తున్నప్పుడు ఎవరు పెద్ద కింద ఆగకూడదని ఇది ఒక ఉదాహరణ.

# పంచాయతీరాజ్ ఎలక్షన్లో బీసీలకు స్థానం కల్పించాలి...



**-బీసీ యువజన మండల అధ్యక్షుడు మద్దుల ప్రశాంత్**

**వీణవంక, మే26(మనవార్త ప్రతినిధి )** వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు మద్దుల ప్రశాంత్ మాట్లాడుతూ రానున్న పంచాయతీరాజ్ ఎలక్షన్లో బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని అన్నారు. ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనుకబడుతున్న బీసీలను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు సీతక్క పరిశీలించాలని కోరారు.

# అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి భారీ గండి పడుతుంది..

**-కొత్త మున్సిపల్ చట్టం పై అవగాహన కల్పించండి..**
**-టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసిన నామ మంత్రపు ఫలితాలు..**
**-అనుమతులకు భిన్నంగా నిర్మాణాలు..**
**-అల్వాల్లో మున్సిపాలిటీలలో అక్రమ కట్టడాలు**



**మల్కాజ్గిరి జిల్లా మే 27 (మన వార్త ప్రతినిధి: అంతోని)** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ లో అక్రమ కట్టడాలు యధావిచ్చగా కొనసాగుతున్నాయి అక్రమ నిర్మాణాలు లను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త మున్సిపల్ చట్టాన్ని తీసుకువచ్చింది ఈ చట్టంలో భాగంగా టాస్కోర్స్ కమిటీలు ఏర్పాటు చేసి అక్రమ కట్టడాలను నియంత్రించాలి అల్వాల్ మున్సిపాలిటీ లో కమిటీలు ఏర్పాటు అయినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. మున్సిపల్ అధికారులను అడిగితే మాత్రం వాళ్లకు నోటీసులు మాత్రం అందజేశామని చెప్తున్నారు అది అదునంగా భావిస్తున్న భైరవికారులు ఇంటి నిర్మాణాలకు ద్దొడిరిన అనుమతులు ఇప్పిస్తున్నారు కానీ అనుమతులకు భిన్నంగా నిర్మాణాలు చేపడుతున్నారు. చట్ట ప్రకారం అసైన్మెంట్ వరకు అనుమతులు పొందినప్పుడు ఉన్న ఇంటి ప్లాన్ ప్రకారం నిర్మాణాలు లేకపోతే వాటిని కూల్చివేయాలి కానీ అక్కడ ఇలాంటి చర్యలు చేపట్టడం లేదు అని ఆరోపణలు వస్తున్నాయి టౌన్ ప్లానింగ్ విభాగం అనుమతుల మేరకు ఇంటి నిర్మాణాలు చేపట్టేవారు నిబంధనలు ప్రకారం ప్రభుత్వ స్థలాలు చెరువులు ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉన్న భూములలో సదరు నిర్మాణం చేయకూడదు గతంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం అనుమతి తీసుకున్నాం 10 శాతం స్థలాన్ని వదులుకో పోవడం నాలాలను ఆక్రమించడం వంటి వాటిపై తక్షణమే చర్య తీసుకోవాలని ప్రజలు అంటున్నారు వాటికి అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టి ఎస్ బి పాస్ విధానాన్ని తీసుకువచ్చింది అందులో భాగంగా ఇంటి నిర్మాణం తీసుకుంటున్న యజమాని సెల్ఫ్ అసెస్మెంట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి సంబంధిత మున్సిపల్ అధికారులు వాటిని పరిశీలించి అసెస్మెంట్ సరిగా ఉంటే 21 రోజులుగా అనుమతులు జారీ చేస్తారు ఒకవేళ అసైన్మెంట్ ప్రకారం ఇంటి నిర్మాణం లేకపోతే చర్యలు తీసుకునేందుకు రెవెన్యూ ఆర్ అండ్ బి అగ్నిమాపక మున్సిపల్ శాఖ చెందిన వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టాస్కోర్స్ బృందం పరిశీలించి కూల్చివేస్తారు ఈ చట్టం అమల్లోకి వచ్చి దాదాపు రెండు ఏళ్లవుతుంది ఇప్పటివరకు గతంలో ఆక్రమించిన వాటితో పాటు ప్రస్తుతం అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలను కూల్చివేయడంలో ఆశించిన త ఫలితం రావడం లేదు దానికి కారణం ఈ కమిటీ అస్సలు పనిచేయడం లేదని తెలుస్తుంది అలాగే టీఎస్ బిపాస్ ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. కొందరు వ్యక్తులు ఒక అంతస్తుకు అనుమతులు తీసుకొని రెండు మూడు అంతస్తులు నిర్మిస్తున్నారు ఇంటి నిర్మాణానికి తీసుకొని వ్యాపార సముదాయ నిర్మాణాలు చేపడుతూనే ఉన్నారని ఫిర్యాదులు వస్తూనే ఉంటాయి మరి కొందరు నాళాలు వాగు వంకలలో నిర్మాణాలు చేపట్టిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి అల్వాల్ మున్సిపాలిటీలలో ఇప్పటివరకు అక్రమ నిర్మాణాలను గుర్తించలేదు ప్రజలు కు కొత్తచెడంపై అవగాహన కల్పించడం లేదు టాస్కోర్స్ టీమ్లు ఏర్పాటు చేయడం లేదు అల్వాల్ మున్సిపాలిటీలో 31 అక్రమ నిర్మాణాలు గురించి అందులో ఐదు నిర్మాణాలు కూల్చేశారు మిగిలిన వాటి పరిశీలిస్తుంటే అధికారుల ద్వారా తెలిసింది 30 అక్రమ నిర్మాణాలను గురించి ఇరవై పూజ చేశారు మిగిలినవి. ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



# పట్టభద్రులు ఓటుతో బీ ఆర్ ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలి ..



– అన్నం ప్రవీణ్

**జమ్మికుంట, మే 26( మన వార్త ప్రతినిధి):** నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ పట్టభద్రుల ప్రతినిధి అయిన కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను ఉద్దేశించి ప్రభుత్వ యూనివర్సిటీ అయిన ఉస్మానియా యూనివర్సిటీలో చదివాడు కాబట్టి పల్లీ బఠానీ అని అవహేలనగా మాట్లాడడం ఒక పట్టభద్రుడిగా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థిగా తీవ్రంగా అన్నం ప్రవీణ్ ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. బీ ఆర్ ఎస్ పార్టీ గత 10 పది సంవత్సరాల అహంకార వైఖరికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికీ పంపినా, అధికారం కోల్పోయాక మతిస్థిమితం కోల్పోయి అహంకారం మితిమీరి పోయి స్థాయి మరచి మాటలు మాట్లాడితే పట్టభద్రుల ఓటుతో బుద్దిచెప్పి బీ ఆర్ ఎస్ కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.బీ ఆర్ ఎస్ పాలనలో విద్యావ్యవస్థ పెద్దఎత్తున నిర్లక్ష్యానికి గురై కే సి ఆర్, కే టి ఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణ నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగాల పేరిట బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన తతంగం అంతా ఇంతా కాదని ,నోటిఫికేషన్ ఇవ్వడం ప్రశ్నా పత్రాలు అమ్మడం పరీక్షల రద్దు వల్ల తెలంగాణ నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని ,ఆ నష్టానికి పూర్తి బాద్యత బీ ఆర్ ఎస్ నాయకులదేనని అన్నారు.కనీసం ఒక్క యూనివర్సిటీ లోనైనా వీ సి నీ పెట్టలేని దద్దమ్మ ప్రభుత్వం బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అని ,ప్రొఫెసర్ల భర్తి లేక ,పది సంవత్సరాలు బోదన సిబ్బంది భర్తి లేక తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.ఈ సమస్యల పట్ల ముందు వరుసలో ఉండి నిరుద్యోగ యువత పక్షాన అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా కొట్లాడిన ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న అని చెప్పారు.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం తీన్మార్ మల్లన్నపై అనేక అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బందించిన ఏనాడూ తన స్వప్రయోజనాల కోసం ఆలోచించలేదు. తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి గత ప్రభుత్వంతో యుద్దం చేసిన గొప్ప ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న అని చెప్పారు.పట్టభద్రుల సమస్యల పట్ల నిరుద్యోగ యువత సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి తీన్మార్ మల్లన్న కాబట్టి రేపు శాసనమండలికి పంపిస్తే పట్టభద్రుల నిజమైన గొంతుకగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నిరుద్యోగ యువత, విద్యార్థుల, మేదావుల అందరి ప్రతినిదిగా ఉంటాడని, యువకులు, విద్యార్థులు, మేదావులంతా ఏకమై తీన్మార్ మల్లన్నకు రెండో క్రమసంఖ్యలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి శాసనమండలికి పంపించాలని తెలంగాణ ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్ కోరారు.

# పార్టి ప్రతిష్టతకు ప్రణవ్ ఎనలేని కృషి..

-కోవర్ట్ లతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడి పోయాడు.
-పార్టి ప్రతిష్టకు భంగం కలిగిస్తే వేటు తప్పదు.
-కార్యకర్తలు అధైర్య పడవద్దు.
- ఎమ్మెల్యే కౌశిక్ ప్రేరేపణతోనే పార్టీకి వ్యతిరేకంగా కొందరు వ్యాఖ్యలు.
-కాంగ్రెస్ నాయకులు.

**జమ్మికుంట, మే 26( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ పై కొందరు నాయకులు చేసిన ఆరోపణలు నిరాధారామైనవని సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో నాయకుడు సుంకరి రమేశ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు పత్తి కిష్టారెడ్డి, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, మహిళా కాంగ్రెస్ నేత పూదరి రేణుక శివకుమార్ గౌడ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మీడియా



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన నాయకులపై అధిష్టానం చర్యలు తీసుకున్నట్టు స్పష్టం చేశారు. దురుద్దేశంతో ఇన్ చార్జి ప్రణవ్, ఆయన కుటుంబ సభ్యులపై దుర్భాషలాడారని తెలిపారు. ఇటీవల ప్రెస్ మీట్ పెట్టి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన నాయకులు కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ప్రణవ్‌ను అడగడానికి వారి స్థాయి ఎంత? అని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడే వారు 'తస్మాత్ జాగ్రత్త' అని హెచ్చరించారు. వొడితల ప్రణవ్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకెళ్తున్నారని తెలిపారు.కొందరు నేతలు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసి ఆయన్నూ బదనాం చేస్తున్నారని తెలిపారు. విలువలు లేకుండా ఓ సీనియర్ నాయకుడు పార్టీలో విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారనిపేర్కొన్నారు. ఎవరి శక్తి ఏంటో వారే గమనించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ లీడర్లు, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ బలోపేతానికి సమిష్టిగా పని చేయాలన్నారు.నాడు దామోదర్ రెడ్డిని ఎదిరించి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో పని చేసిన సందర్భాన్ని కోటి గుర్తుచేశారు.పక్క పార్టీల నుంచి వచ్చే బహుమతుల కోసం కొందరు బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెర తీశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రేరేపణతో కోవర్టులుగా మారి కొందరు లీడర్లు పార్టీకి, ఇన్ చార్జి ప్రణవ్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి

# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**మంచిర్యాల జిల్లా, మే 26 (మన వార్త ప్రతినిధి):–** ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం జూన్ 19న పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో వైద్యం పొందుతున్న తలసేమియా, సికిల్ సెల్, సికిల్ తాల్ పిల్లలకు జూన్ 16న నిర్వహించు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తలసేమియా సికిల్ సెల్ ట్రాన్స్లేషన్ సెంటర్ ఇంచార్జ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిమటాలజిస్ట్ వైద్యుడు డాక్టర్ రంజిత్ కుమార్, హైదరాబాద్ సివిస్ సిటిజన్స్ ఆసుపత్రి వైద్య నిపుణులచే వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు మే 30వ తేదీ లోపు బ్లడ్ బ్యాంక్ మొబైల్ నెంబర్ 7036222259 కు ఫోన్ చేసి, తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు.

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ కు ఘన సన్మానం



**మంచిర్యాల జిల్లా మందమర్రి, మే 26 (మన వార్త ప్రతినిధి):–** మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను ఆదివారం పట్టణంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంజీవ్ కు కుమ్మరి సంఘం రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, సంజీవ్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సారం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న ఓటమికి కేటీఆర్ కుట్ర...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 26 (మన వార్త ప్రతినిధి )** కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పసుపులేటి వీరబాబు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఓటమికి కేటీఆర్ మరియు అతని కుటుంబ సభ్యులు కంకణం కట్టుకొని ఉన్నారని, సమాజంలో తీన్మార్ మల్లన్న ను చెడుగా చూపించే ప్రక్రియ జరుగుతుందని అన్నారు. తీన్మార్ మల్లన్న పై వ్యక్తిగత కక్ష తోటి కేసిఆర్ కుటుంబం మల్లన్నను ఓడగొట్టేందుకు విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని అన్నారు. తీన్మార్ మల్లన్న ఓడిపోతే అది ఎస్సీ, ఎస్టీ,బీసీల, మైనార్టీల ఓటమిగా అవుతుందని,ఇప్పటికైనా మనం ఒక బీసీ నాయకుడైన తీన్మార్ మల్లన్న ను కాపాడుకునే అవకాశం మనందరి మీద ఉందని అన్నారు. కేటీఆర్ ఒక బడుగు బలహీన అభ్యర్థి నిలబడితే కంకణం గట్టుకుని అవినీతి సొమ్ముతో ఓడ కొట్టాలని చూస్తున్నారని అన్నారు .టీఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులు కూడా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులూ కూడా తీన్మార్ మల్లన్న కు మద్దతు ఇవ్వాలని లేకపోతే మన ఉనికికే ప్రమాదం ఉందని అన్నారు. నిరుద్యోగులు పట్టబద్ధులు అందరు కూడా తీన్మార్ మల్లన్న గెలిపివ్వాలని అన్నారు.

## వర్షపు నీరు రివర్స్ రావడం వలన ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు ...



**కుత్బుల్లాపూర్ జిల్లా మే 27 (మన వార్త ప్రతినిధి: అంతోని)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ప్రశాంత్ నగర్,(జీడిమెట్ల విలేజ్ )రాంరాజ్ నగర్ లో డ్రైనేజీ సమస్య మరియు సుచిత్ర నేషనల్ హైవే నిర్మాణం లో ఉన్న పనుల వల్ల నీరు రివర్స్ రావడం వలన ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించి సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని వాటర్ వర్క్స్ మరియు జిహెచ్ఎంసి అధికారులను వెంటనే సమస్యను పరిష్కరిచాలని కోరి తదుపరి వెంకన్న హిల్స్ ఫేస్-1/2 లో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనులను పరిశీలించి రానున్న వర్షా కాలం దృశ్య కాలనీ వాసులు బ్రిడ్జ్ పనులతో పాటు కస్పీట్ వాల్ ఏర్పాటు చేయాలనీ కోరగా సంబంధిత అధికారులతోని మాట్లాడి వెంటనే రానున్న వర్షాకాలం దృశ్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

# కన్నుల పండుగగా బీరప్ప కామరాతి ల కళ్యాణం



**మంచిర్యాల జిల్లా, మే 26 (మన వార్త ప్రతినిధి):–** జిల్లాలోని సీతారాంపల్లి గ్రామంలోని గొల్లవాడలో గల బీరప్ప ఆలయంలో కుల గురువు భీరయ్య, కామరాతి ల కళ్యాణాన్ని ఆదివారం గొల్ల, కురుమ కులస్తులు, వారి కులాచారం ప్రకారం భీర్న పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండుగగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామునే దాదాపు 110 కి పైగా లగ్నం బోనాలను గొల్ల, కురుమ మహిళలందరూ ఒకే రంగు గల చీరలను ధరించి, బోనాలో బయలుదేరగా, ఒళ్లంతా పసుపు, గంధం పూసుకని గజ్జలు కట్టుకున్న బీర్న కళాకారులు డోలు, తాళం కొట్టుకుంటూ, శివసత్తుల పునకాల నడుమ బోనాలను గుడి వద్దకు భారీ ర్యాలీగా తీసుకువచ్చి, గుడిలో బోనాలను ప్రతిష్టించారు. అనంతరం భీర్న పూజారులు పసుపు, కుంకుమ, పచ్చతో పెద్దగా పట్నం వేసి, గుడిలో గల లింగాలను పట్నంపై ప్రతిష్టించి, అనాదిగా వస్తున్న కులాచార సాంప్రదాయం ప్రకారం కుల గురువు అయ్యల భీరయ్య కామరాతి ల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుల పెద్దమనిషి, కమిటీ సభ్యులు వేసిన చలవ పందిరిలో కింద భక్తులందరూ, కూర్చుని కన్నుల పండుగగా కళ్యాణాన్ని వీక్షించారు. దాదాపు ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ కళ్యాణాన్ని చూడడానికి గొల్ల, కురుమ కుటుంబాలకు చెందిన బంధువులే కాకుండా గ్రామంలోని ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం ఎంతో ఆసక్తితో తరలి వచ్చి, కళ్యాణ వేడుకలను తిలకించారు. బీర్న కళాకారులు భీరన్న ఒగ్గు కథ చెబుతూ వచ్చిన భక్తులను ఆకట్టుకున్నారు. కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ దాతలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కుల పెద్ద, కమిటీ సభ్యులు, కార్యక్రమం నిర్వహించడానికి వచ్చిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా శిర్షా గ్రామం నుండి వచ్చిన బీర్న పూజారులు అందరూ కలిసి కులాచారం ప్రకారం జరగవలసిన తంతులన్నింటిని నిర్వహించి, కులస్తులతో పాటు భక్తుల మెప్పు పొందారు. బుధవారం పెద్ద ఎత్తున గొల్ల, కురుమ మహిళలు పోసే బోనాలు, భీర్న కాళాకారులు ఒగ్గుకథతో పాటు అయ్యల్ల భీరయ్య కామరాతి వేషధారణలతో నాగవెళ్ళి కార్యక్రమం మరింతగా అలరించే విధంగా పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించండి



**మంచిర్యాల జిల్లా మందమర్రి, మే 26 (మన వార్త ప్రతినిధి):–** సింగరేణి ఏరియాలోని కేకే 5 గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి, తెలుసుకున్నారు. అనంతరం గని మేనేజర్ తో సమావేశమై, సమస్యలపై చర్చించారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తారని మేనేజర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ



**మంచిర్యాల జిల్లా మందమర్రి, మే 26 (మన వార్త ప్రతినిధి):–** నిస్సహాయ నిరుపేద కుటుంబాలు ఎలాంటి ఆపదలో ఉన్న వారికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ ఉండి, వారికి సహాయ సహకారాలు అందజేస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. పట్టణానికి చెందిన పరమేష్ డయాలసిస్ వ్యాధితో బాధపడుతుండగా, సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పరమేశ్ స్వగృహంలో ఆయన కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం, నిత్యవసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అజీమోద్దీన్ మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభం అయిన తర్వాత పరమేష్ పిల్లలకు బ్యాగులు, పాఠ్యపుస్తకాలు తదితర వాటిని సొసైటీ తరపున అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన టిఎంటి మేనేజర్ రాధ, రవీందర్, అజయ్, సాయి, ఆనంద్, తదితర దాతలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నదిపట రాజ్ కుమార్, సభ్యులు చరణ్, నాగరాజు, చింటూ, షారుక్, రాకేష్, రాజు, అజయ్, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్ ...




**జమ్మికుంట, మే 26( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం గంద్రపల్లి,నగురం గ్రామలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు కార్యకర్తలు వున్నారు.

## నల్ల పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, మే 26 (మన వార్త ప్రతినిధి నందు):**
వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ లో గల నల్ల పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాగిరెడ్డి, ఎగోళం శ్రీనివాస్, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీరికి సంజీవని ఈ పండు..



రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

## లాడ్జిలు, హొటల్ లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన పోలీసులు..



**–నిబంధనలు విరుద్ధంగా లాడ్జిలు, హొటల్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు,**
**–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**


**వేములవాడ, మే 26 (మన వార్త ప్రతినిధి నందు):**
జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేకమైన చర్యల నివారణకే రాత్రి సమయంలో వేములవాడ పట్టణంలో లాడ్జిలు, హొటల్స్ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా లాడ్జీలు, హొటల్స్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుదాని ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న హొటల్స్, లాడ్జి లలో అసాంఘిక కార్యాలపాలకు ,చట్టవ్యతిరేకమైన చర్యలకు తావులేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడాం జరిగిందని, లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డు లు, ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోవాలని,లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.

## టీజేయు ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం



**కమలాపూర్ మే 26 (మన వార్త ప్రతినిధి కళ్యాణ్ )**
కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలి వద్ద తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ టిజేయు నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమార్ స్వామి చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులని సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయడమే జర్నలిస్టుల వృత్తి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ , ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు, గౌరవ సలహాదారులు వెంగళ విజయ్, కోశాధికారి కొండపర్తి సురేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి జూపాక విక్రం, సంయుక్త కార్యదర్శి ఎర్రం రమేష్, కార్యవర్గ సభ్యులు బూర్గుల ప్రశాంత్, ఎండి సందాని, పుల్ల సందీప్, ఎర్రం రంజిత్, పుల్ల రాజేష్, కోలే దామోదర్, పెరుక కళ్యాణ్, కిన్నెర వేణు తదితరులు పాల్గొన్నారు.

## బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే..



**మన వార్త** మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్ర్కీన్‌కు అలవాటు పడుతున్నారు.దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్ర్కీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్ర్కీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి.

## జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా?



**మన వార్త** ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం.. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయిజీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

## ఐపీఎల్ చాంపియన్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్..






**–కేకేఆర్ ముచ్చటగా మూడోసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది...**

ఐపీఎల్ 2024 సీజన్ ఫైనల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘోర పరాజయంతో ఆ జట్టు ఓనర్ కావ్యా మారన్ తీవ్ర భావోద్వేగానికి గురైంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 18.3 ఓవర్లలో 113 పరుగులకు కుప్పకూలింది. ఎయిడెన్ మార్క్‌రమ్(23 బంతుల్లో 3 ఫోర్లతో 20), ప్యాట్ కమిన్స్(19 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు.కేకేఆర్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్(3/19) మూడు వికెట్లు పడగొట్టాడు. వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ తలో వికెట్ తీసారు. ఐపీఎల్ చరిత్రలోనే ఫైనల్లో అత్యల్ప స్కోర్ నమోదు చేసిన జట్టుగా సన్‌రైజర్స్ చెత్త రికార్డ్ నమోదు చేసింది.అనంతరం లక్ష్యచేధనకు దిగిన కేకేఆర్ 10.3 ఓవర్లలో 2 వికెట్లకు 114 పరుగులు చేసి 57 బంతులు మిగిలి ఉండగానే సునాయస విజయాన్నందుకుంది. సునీల్ నరైన్(6) విఫలమైనా.. రెహ్మానుల్లా గుర్బాజ్(32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 39), వెంకటేశ్ అయ్యర్(26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52 నాటౌట్) సత్తా చాటారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ప్యాట్ కమిన్స్, షెహ్‌బాజ్ అహ్మద్ తలో వికెట్ తీసారు. ఈ టోర్నీ ఆసాంతం కేకేఆర్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఫైనల్లోనూ సన్‌రైజర్స్‌ను మట్టికరిపించిన కేకేఆర్ ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను ముద్దాడింది.